
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 20 జూన్ 2024 | పేజీలు 8


# రాహుల్ గాంధీ ప్రజల మనిషి

- నిరంతరం ప్రజల పక్షాన ఆయన పోరాటం.
- రాహుల్ నాయకత్వంలోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు:నీలం మధు.
- పటాన్ చెరు లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.
- పుట్టిన పిల్లలకు రూ.10000.
- రాహుల్ జన్మదిన సందర్భంగా నీలం మధు వినూత్న కార్యక్రమం.
- జూన్ 19న పుట్టిన పిల్లలకు ఫిక్స్ డిపాజిట్.
- రోగులకి పండ్ల పంపిణీ.
- పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్.





## మంత్రి కొండా సురేఖ

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాహుల్ గాంధీ ప్రజల మనిషని, బీజేపీ అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరువు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.


వివరాలు 2లో


# ఫుడ్ సేఫ్టీపై... నిర్లక్ష్యం వద్దు

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్









సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి పట్టణంలోని ఫైన్ బావర్చి హోటల్, స్నాక్ కింగ్ ( కరాచీ బేకరీ ) లను ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ బృందం బుధవారం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు .నాసిరకం ఆహార పదర్థాలను, తారీకు ముగిసిన ఆహార పదార్థాల ను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టారెంట్లు,బేకరీలు ,ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలమేరకు , ప్రభుత్వ నిబంధనలప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . సంగారెడ్డి ఫైన్ బావర్చి రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించగా ఫుడ్ లైసెన్స్ ప్రదర్శించబడలేదు, కిచెన్ ఫ్లోర్ అపరిశుభ్రంగా, టైల్స్ లేకుండా, అంటుకుని జిగటగా ఉంటుంది. చాలా చోట్ల నేల తెగిపోయి గుంతల్లో నీరు చేరడాన్ని, పాత్రలు అపరిశుభ్రంగా వున్నాయి , వెజ్ - నాన్ వెజ్ ఒకే డీప్ ఫ్రీజర్‌లలో నిల్వ చేయబడడం , సుమారు 5 కిలోల టొమాటోలు కుళ్ళి పోయి ఉండడం , బేకరీ ప్రాంతంలోని ట్రేలు తుప్పు పట్టివుండడాన్ని , వంటగది, బేకరీ తయారీ ప్రాంతం మొత్తం చెత్తతో అపరిశుభ్రంగా ఉండడాన్ని , టుటి ఫ్రూటీ, బేకింగ్ పౌడర్, ఆల్ టైమ్ కేక్ మిక్స్, ఫుడ్ కలర్స్, కిస్సాన్ జామ్, లాలీ క్యాండీ వంటి గడువు ముగిసిన రూ. 8,120/- విలువగల పదార్థాలుఅపరిశుభ్రంగా పడివుండడాని గుర్తించడం జరిగిందని తెలిపారు.


వివరాలు 2లో


# శాసన సభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులుని సన్మానించిన వీర శైవ లింగాయత్ కుల సంఘం







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని బసవ మండపంలో వీర శైవ లింగాయత్ కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ని మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ నీ వీర శైవ లింగాయత్ కుల సంఘం ఆధ్వర్యంలో బాల్కి పీఠాధిపతి బసవ లింగ పటేదేవురే గారి చేతుల మీదుగా సన్మానించరూ ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అనంద్ స్వరూప్ షేట్కార్ సాగర్ షట్కర్ శంకరయ్య స్వామి మరియు కుల సంఘం పెద్దలు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోజువారి టార్గెట్ పూర్తి చేయాలి

- ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉండరాదు.
- తాసిల్దార్ లు,ఆర్డీవోలు వెంట వెంటనే ధరిని దరఖాస్తులు పరిష్కరించాలి.
- కోర్టు సమస్యలు త్వరగా పరిష్కరించాలి .
- రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ధరణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని తాసిల్దార్ లు ఆర్డీవోలు తో బుధవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అధికారులు అనుమతి లేకుండా సెలవు పెట్టరాదని ఆదేశించారు . జిల్లాలోని రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు .ఆర్డీవోలు, తహసిల్దార్ లు వారి స్థాయిలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో సర్వే జరిపి పూర్తిస్థాయి నివేదిక ను కలెక్టరేట్కు సమర్పిస్తే వెంటనే కలెక్టర్ స్థాయిలో ఉన్న సమస్యలు సైతం పరిష్కరించనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతతో పాటు వేగవంతంగా ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు. ధరణిలోని ఒక్కొక్క మాడ్యూల్ లో ఉన్న డాటా ఎంట్రీ రోజు వారి టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ధరణిలో పరిష్కరించిన ఫైల్స్ ను భద్రపరచాలని తాసిల్దార్లకు సూచించారు . ధరణిలో ఎక్కువగా భూమి స్వరూపం మార్పు పేరులో తప్పులు సర్వే నంబర్ల లో తప్పులు విస్తీర్ణంలో తప్పులపై వస్తున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసీల్దారులకు ఆర్డీవోలకు సూచించారు. ధరణి దరఖాస్తులను ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో అధికారులు పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా టీం ఏం 33 కి సంబంధించిన సమస్యలు , కోర్టు సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు .

# మిషన్ భగీరథ్ నల్ల కనెక్షన్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయాలి

-స్థానికసంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మిషన్ భగీరథ్ నల్ల కనెక్షన్ల సర్వే కార్యక్రమ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ్ నల్ల కనెక్షన్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయాలి ఆదేశించారు . గ్రామాల్లాల్లో ప్రతిరోజూ 50 ఇండ్లను సర్వే చేయాలనీ, ఈ సర్వే శుక్రవారం సాయంత్రాని కల్లా పూర్తి కావాలని మండల అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శు లను ఆదేశించారు . వర్షకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు . వ్యాధులను నిరోధించడానికి మురికికాలువలు , శుభ్రం చేయాలనీ అన్నారు . ఎక్కడా కూడా నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . యాంటీ లార్వాల్ కార్యక్రమాలు చేపట్టి దోమలనివారణకు చర్యలు చేపట్టాలన్నారు . హరితహారం కార్యక్రమం లో భాగంగా శాఖల వారీగా వున్నా టార్గెట్ ప్రకారం ఈ నెల 30 వరకు ఫిట్టింగ్ పనులు పూర్తి చేయాలనీ అన్నారు . వచ్చే నెల 15 వరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలనీ ఆదేశించారు. గ్రామస్థాయిలో వున్నా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా . అదనపు డి ఆర్ డి ఓ జంగారెడ్డి సంబంధితాధికారులు పాల్గొన్నారు.

# రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మరియు ఎంపీ

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ షేట్కార్ ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం మిన్సిపాల్ కార్యకలాపాలపై మున్సిపల్ కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఇప్పుడు వర్షాలు మొదలైనందున డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని అన్నారు మున్సిపల్ కౌన్సిలర్ లు కఫ జనాలకు వైర్ ఇబ్బంది వచ్చినా దగ్గరుండి చూసుకోవాలి అని అన్నారు అనంతరం జహీరాబాద్ ఎంపీ గా గెలుపొందిన సురేష్ కుమార్ షేట్కార్ కి శాసన సభ్యులు మరియు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ లు తో కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఫుడ్ సేఫ్టీపై... నిర్లక్ష్యం వద్దు

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్

మొదటిపేజీ తరువాయి...

ఫైన్ బావర్చి హోటల్ లో రూ. 8320/- విలువ గల లేబుల్ లేని మిల్క్ బ్రెడ్, షార్ట్ బన్, రౌండ్ బన్, బిస్కెట్లు , రస్క్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.స్నాక్ కింగ్ (కరాచీ బేకరీ) లో తనిఖీ లు నిర్వహించగా కౌంటర్ వద్ద ఈఐబజీతి లైసెన్స్ ప్రదర్శించబడలేదని , సుమారు 2 కిలోలు లేబుల్ లేని, తరిగిన చీజ్, రిఫ్రిజిరేటర్లో గుర్తించడం జరిగింది . గడువు ముగిసిన బటన్ మష్రూమ్ , మాలా స్ట్రాబెర్రీ లను గుర్తించడం , తిలక్ ఖర మేతి, తిలక్ ఖర సాదా యొక్క ఇన్యాక్టివ్ లైసెన్స్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఆహార వ్యాపారంచేసే వారి పై చర్యలు తప్పవని పేర్కొన్నారు . నాసిరకం ఆహార పదర్థాల విక్రయాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు . ప్రభుత్వ వసతి గృహాలు, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు లైసెన్స్ ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్-2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ తెలిపారు

# రాహుల్ గాంధీ ప్రజల మనిషి

మొదటిపేజీ తరువాయి...

రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నీలం మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ జన్మదినమైన జూన్ 19న పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జన్మించిన పిల్లలకు ఒక్కొక్కరికి రూ. పదివేల ను ప్రకటించారు. బుధవారం జన్మించిన ఒక మగ బిడ్డకు మంత్రి సురేఖ చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. రాహుల్ జన్మదిన సందర్భంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం పట్ల నీలం మధును మంత్రి కొండా సురేఖ అభినందించారు.

అనంతరం నీలం మధు మాట్లాడుతూ భారత దేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. దేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి భారత్ ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భారత్ జోడో యాత్ర చేపట్టి ప్రజల అందరిని ఏకం చేసి వారి మనసులను గెలుచుకున్న ఘనత రాహుల్ కి దక్కుతుందన్నారు. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దేనని అభిప్రాయపడ్డారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఏ లక్ష్యంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, శ్రేణులతో కలిసి కాంగ్రెస్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా సైనికుల వలె కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, చంద్రారెడ్డి,సదర్ మల్లేష్, యూసుఫ్,గుండ్ల మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# 21న ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు

అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో 2023?24 సంవత్సరంలో పదవతరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జోగిపేట స్నేహ మంజీర అసోసియేషన్ (1984?85) ఎస్ఎస్సీ బ్యాచ్ తరపున నగదు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్. గోవర్దన్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఈనెల 21వ తేదిన ఉదయం 10.30 గంటలకు జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో నగదు బహుమతులను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము చదువుకున్న పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో వారిని ప్రోత్సహించేందుకే ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . అసోసియేషన్ సభ్యులు విధిగా హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన బిజెపి బొల్లారం టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో మల్లన్న బస్తి లో శ్రీకాకుళం కు చెందిన వ్యక్తి మోహన్ వయసు (35) సంవత్సరాలు బొల్లారంలో జీవనం సాగిస్తున్నాడు మంగళవారం రాత్రి నిద్రలో చనిపోయి ఉన్నాడు.అతని గురించి కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి దృష్టికి తేవడంతో ఒక పేదవాడు ఇద్దరు పిల్లల తండ్రి చనిపోయాడు వాళ్ళ అమ్మ నాన్న ఊర్లో ఉన్నారు దయచేసి మీరు ఏమైనా చేసి సొంత గ్రామానికి పంపియమని అడిగారు దీంతో ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కుటుంబా బాధను అర్థం చేసుకొని తన వంతుగా పదివేల రూపాయలు సహయం చేస్తూ అంబులెన్స్ మాట్లాడి సొంత గ్రామానికి పంపడం జరిగింది.కాలనీవాసులు మాట్లాడుతూ సొంత కుటుంబ సభ్యులే పట్టించుకోని రోజులు అలాంటిది ఈ రోజు మీ పెళ్లి రోజు అయినా సరే మీరు వచ్చి దగ్గరుండి ఒక పేదవాడికి సహయం చేసినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానుము అన్నా అని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో అన్నారు.



# జోగిపేటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అందోల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి డిజి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, గోహెర్ అలీ, చిట్యాల మధు, రాజశేఖర్, ఉలువల సతీష్, భాస్కర్, చింతకుంట శివ, నాగయ్య, లక్ష్మణ్, నాగరాజు, లక్ష్మినారాయణ, వీరేశం, అశోక్, తేజ్, నందు, ప్రశాంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో రోజు గంట ఆటలకు కేటాయించాలి

**-డి.అంజయ్య విశ్రాంత మండల విద్యాధికారి**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బడిబాట ఆరవ రోజు మరియు చివరి రోజు క్రీడా దినోత్సవం సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ నెంబర్1 పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులందరికీ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా ఒక గంట విద్యార్థులకు క్రీడలకు కేటాయించాలని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. ఆటల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది అయినప్పటికీ పాఠశాలలకు సమాజ భాగస్వామ్యం అందించాలని జిల్లా కోఆర్డినేటర్ సి ఎం ఓ వెంకటేశం తెలిపారు. బాలురతో పాటు బాలికలకు తప్పనిసరిగా ఆటలలో సమయం కేటాయించాలని జిల్లా కోఆర్డినేటర్ ఏ.ఎమ్.ఓ అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ జి.సి.డి.ఓ సుప్రియ, బాలికల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జయసుధ ప్రభుత్వా నెంబర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# మహిళాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**– మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మహిళల అభ్యున్నతే ప్రభుత్వా లక్ష్యం అని ,పేద ఆడ పిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి అని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు.నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల యొక్క వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని,ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదువుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఇట్టి నగదు ప్రోత్సాహకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది, తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందన్నారు.కళ్యాణ లక్ష్మి పథకం పేద ,ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచని ,ఇది బాల్య వివాహాలను నిర్మూలించడానికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 100116/- ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,రాజకీయ నాయకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో స్పెషల్ డ్రైవ్

**మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ఐదవ వార్డు లో స్పెషల్ డ్రై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ మరియు వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ పాల్గొని కౌన్సిలర్ చెలిమెల ప్రియాంక కుమ్మరి రఘుపతి, ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఎస్ఐ శివానందం, మున్సిపల్ మేనేజర్ రఘువర్ధన్, వార్డు ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొని ఐదవ వార్డులోని పిచ్చి మొక్కలను మరియు గుంతలుగా ఉన్నచోట గుంతలను మట్టి పోసి కూల్చడం నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ ప్రియాంక కుమార్ రఘుపతి, మాట్లాడుతూ ప్రతి వారంలో రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అలాగే ట్రాక్టర్ డోజర్ తోని వార్డులోని శుభ్రం చేయడం వచ్చేసి సీజన్లో ప్రజలకు ఎలాంటి విష జ్వరాలు రాకుండా ముందుగానే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, రాజు, నర్సోజి, మున్సిపల్ సిబ్బంది పాల్గొని ఐదో వార్డును శుభ్రపరచాలి.

# కేజీబీవీలో వాచ్ మెన్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నైట్ వాచ్ మెన్ ఉమెన్ పోస్టుకు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 28వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మండల ఇంచార్జి విద్యాధికారి యాదవ రెడ్డి తెలిపారు. నైట్ వాచ్ మెన్ ఉమెన్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి 18 నుండి 45 సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండాలని.ఆసక్తి,అర్హత గల వారు మండలానికి చెందిన వారై ఉండాలని పదవ తరగతి సర్టిఫికెట్స్ తో పాటు,ఆధార్, రేషన్ కార్డ్,నివాస ధ్రువీకరణ పత్రం జతపరచాలని కేజీబీవీ పాఠశాల జిల్లా ప్రత్యేక అధికారికి దరఖాస్తు అందజేయాలని ఎంఈఓ యాదవ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను మండలస్థాయి కమిటీ సమావేశంలో అభ్యర్థులను ఎంపిక చేస్తారని. ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను జూలై 3 వ తేదీన ప్రకటిస్తారని తెలిపారు. సందేహాల కొరకు పాఠశాల ప్రత్యేక అధికారి ఫోన్ నం. 9951488251ను సంప్రదించాలని తెలిపారు.

# ప్రతి విద్యార్థి శివాజీ అడుగుజాడల్లో నడవాలి

**శివాజీ పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు బాలకిషన్**



దుబ్బాక, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి శివాజీ అడుగుజాడల్లో నడవాలని శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు బాలకిషన్ సూచించారు. దుబ్బాక పట్టణంలో ఛత్రపతి శివాజీ పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహారాజు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. శివాజీ పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి,దిశా,శ్రీవాణి,సరస్వతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గృహ కార్మికుల డిమాండ్ పరిష్కరించాలి

**సమాజంలో సరియైన గుర్తింపు ఇవ్వాలి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అంర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు మెడ్వాన్ కార్యాలయం లో అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో స్థానిక మెడ్వాన్ కార్యాలయం లో పత్రిక విలే కర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి హక్కులను వారి డిమాండ్స్, సందర్భంగా గృహ కార్మికుల డిమాండ్స్ నివేదికలు ,ర్యాలీలు నిర్వహిస్తూ కార్మికులకు ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది వారి హక్కులను వారు గుర్తించే దిశగా వారిని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్లు చేయించడం జరుగుతుంది అని తెలియజేశారు అనంతరం గృహ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ మరియు డిఎల్ఎస్సి సెక్రెటరీ బి రమేష్ ప్రతి ఇంట్లో దంపతులు ఇద్దరు సాఫీగా ఉద్యోగాలు చేసుకోవటానికి ఎంతో తోడపడుతున్న గృహ కార్మికులకు సరైన గుర్తింపు పొందడం లేదని ఒక్క రోజు పని మనిషి రాకపోతే ఇల్లంత ఎక్కడి పని అక్కడే ఉండిపోతుందని ఇలాంటి పని వారు హక్కులు, అధికారాలు, సరైన వేతనం పొందడం కోసం పోరాటాలు చేయవలసి వస్తుందని గృహ కార్మికుల జీవితాలలో మార్పుకోసం మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ గృహ కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసి వారికీ హక్కులు అవకాశాలపై అవగాహన కల్పించి తత్ ద్వారా గృహ కార్మికుల జీవితం లో ఆనందం నింపాలని ఈ కార్యక్రమం చేయడం అభినందనీయం అని అన్నారు. ఆయన న్యాయపరమైన సేవలు ఎల్లవేళలా ఉచితంగా అందిస్తామని అన్నారు. అలాగే గృహ కార్మికుల డిమాండ్స్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. మరియు వీరేశం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ మీరు ఇండ్లల పనితో పాటు లేబర్ పని కూడా చేస్తారు కాబట్టి అందరూ లేబర్ కార్డు తప్ప కుండా తీసుకోవాలని చెప్పారు.18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల వరకు లేబర్ పని చేసే వారు అందరు అర్హులే అని చెప్పారు. ఇంకా అందరూ ఎన్సూరెన్స్ కూడా చేసుకోవాలని చెప్పారు అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని గృహ కార్మికులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది అనంతరం 150 మంది గృహ కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెడ్వాన్ కో ఆర్డినేటర్ పి . స్వప్న, మెడ్వాన్ కో ఆర్డినేటర్ ఎం ఏ ముహజీబ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## భవిత జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు గ్రాండ్ వెల్కమ్

**-వెల్కమ్ చెప్పిన కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు మరియు డైరెక్టర్లు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వినూతనంగా స్వాగతం పలికారు. ముందుగా విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరఫున స్వాగతం పలికి కేక్ కట్ చేసి విద్యార్థులకు వెల్కం చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ బాలరాజ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాల నియమాలను పాటిస్తూ, కళాశాల ఉపాధ్యాయ బృందానికి సహకరిస్తూ క్రమశిక్షణతో చదివి, మంచి మార్కులు సంపాదించి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, అదేవిధంగా సెకండ్ ఇయర్ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలి ఎస్సై వెంకట్ రెడ్డి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ప్రజలకు యువతకు ముఖ్యంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని బుధవారం నాడు స్థానిక ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు

ప్రజలు తమ తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని అని సూచించారు అధిక లాభాలు కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టవద్దని యాప్ లో కూడా బెట్టింగులు ఆడవద్దని స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం కాంగ్రెస్ శ్రేణులు,పార్టీ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,యూత్ రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,పార్టీ మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, బండి పెల్లి రాజు,ఎర్రల రాజు,తిప్పారపు మల్లేశం,పులి సంతోష్,రొడ్డ మల్లేశం,కొంకటి రాములు,శెట్టి రాజు,బండి వేణు యాదవ్,జెల్లా ప్రభాకర్,కత్తి రమేష్,కుంట హరికృష్ణ,మానాల రవి,రంగోని రాజు,నాగరాజు,మహంకాళి బాబు,ఇస్కిల్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ ఉపసర్పంచ్ హరీష్ ఎన్ఓసి అందజేత



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఒక లక్ష 20 వేల రూపాయలు చెక్కును అందజేత ఈ సందర్భంగా తాజా మాజీ ఉపసర్పంచ్ హరీష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తూప్రాన్ మండలం వెంకటయ్య పల్లె గ్రామానికి చెందిన తిగుళ్ల సుధాకర్ వైద ఖర్చులకోసం ఉప సర్పంచ్ స్పందించి బీర్ ఎస్ నాయకునికి బుధవారం అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండికి ఘన స్వాగతం



బెజ్జంకి,సూర్యన్యూస్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి అయ్యాక మొదటిసారి కరీంనగర్ కు వెళ్తున్న క్రమంలో అయన కు బుధవారం మండలంలోని రేగులపల్లి స్టేజి వద్ద బీజేపీ జిల్లా,బెజ్జంకి ఆయా మండలాల బీజేపీ శ్రేణులు,అనుబంధ సంఘాలు,అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కేంద్ర మంత్రి బండికి ఘన స్వాగతం పలికి గజమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ భారీ ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులకు,అభిమానులకు అభివాదాలు చేస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు,గెలుపుకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు,తూముల రమేశ్ యాదవ్,సాన వేణు,బండిపెల్లి సునీత,బామండ్ల జ్యోతి,సంఘ రవి,బుర్ర మల్లేశం గౌడ్, బోనగం నరేష్,గంప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగింపు

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు అయిన జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది.

# నిండుగా వర్షాలు కురిసిన తర్వాతే విత్తనాలు నాటుకోవాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : నిండుగా వర్షాలు కురిసిన తర్వాతనే రైతులు విత్తనాలు నాటుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని సలాక్ పూర్, ధర్మారం గ్రామాలలో పత్తి పంటలను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా విత్తనాలు ముందస్తు వేయకుండా పూర్తిస్థాయిలో వర్షాలు పడిన తర్వాతనే అదును పదును చూసుకొని విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. వర్షపాతం 60 నుండి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలు వేసుకోవాలన్నారు. అధిక ఉష్ణోగ్రత వల్ల భూమిలో వేడి ఉండడం వల్ల విత్తనాలు మనకెత్తలేక పోతాయని రైతులకు సూచించారు. అర కొర వర్షాలతో భూమిలో పదును లేకుండా విత్తనాలు వేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని వర్షం పడేంతవరకు ఆగి విత్తనాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు సరిపడా పత్తి విత్తనాలు వరి విత్తనాలు మొక్కజొన్న కందులు తదితర విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులెవరు ఆందోళన చెందకుండా అవసరం ఉన్నప్పుడే కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ గ్రామపంచాయితి ఆధ్వర్యంలో 27న కిరాయి వేలం




కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో వారసంత, గ్రామపంచాయితి పాత భవనముల సముదాయాన్ని ఈ నెల 27న గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద వేలం వేయనున్నట్లు పంచాయితి కార్యదర్శి దెవేందర్ రాథోడ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 27న అంగడి వేలంతో పాటు, గ్రామపంచాయితి 3 పాత భవనాల షెటర్లను కిరాయికి ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తామన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని సూచించారు. అలాగే రూ. 50 వేల డీడీ లేదా నగదుతో ముందుగా గ్రామపంచాయితిలో సమర్పించాలని సూచించారు. వేలంలో దక్కించుకున్నవారు నాలుగవ వంతు రూపాయలను వెంటనే చెల్లించాలన్నారు. వేలం కాలపరిమితి జూలై 1 నుండి 31 మార్చి 2025 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మద్దూర్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ దేశ ప్రజల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ దేశ ప్రజలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కామెడీ జీవన్ రెడ్డి, డైరెక్టర్ కాటం బాలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పది వేల అర్ధిక సహాయం



మేజర్ న్యూస్, నంగునూరు నంగునూరు మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన గౌరబోయిన యాదయ్య కుటుంబానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చక్రదర్ గౌడ్ పది వేల అర్ధిక సహాయాన్ని పంపించారు. నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు గౌరబోయిన సంపత్ తండ్రి యాదయ్య ఈ నెల 8 న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చక్రదర్ గౌడ్ పది వేల అర్ధిక సహాయాన్ని పంపించారు. ఈ డబ్బులను నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి,కాంగ్రెస్ నాయకులు చింతల నవీన్ కుమార్, ఎం.డి. ముక్కరాం, ఎం.డి. అల్తాఫ్, ఎం.డి. ఆరిఫ్, నీల రాకేష్,గౌరబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

కొండపాక మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళ వాచ్మెన్ కు ఆదర్శ పాఠశాలలోని హాస్టల్లో సహాయ వంట మనిషి కాళీ ఉన్నందున వాటికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల విద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు ఇట్టి పోస్టులకు ఈ నెల 19 నుండి 23 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళ వాచ్మెన్ కు పదవ తరగతి పాసై ఉండాలని ఆదర్శ పాఠశాల లోని హాస్టల్లో సహాయ వంట మనిషికి ఏడవ తరగతి పాసై ఉండాలని తెలిపారు వారు 18 సంవత్సరాల పైబడి 40 సంవత్సరాలు లోపు ఉండాలని కొండపాక మండలానికి చెందిన వారే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు వారి సర్టిఫికెట్స్ తో పాటు నివాస ధ్రువీకరణ పత్రము విజేత చేయాలని అన్నారు మండల లెవెల్ కమిటీ సమావేశం అభ్యర్థులను పూర్తిగా చేసి వారి జాబితాలో ప్రకటిస్తారని ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాల ప్రత్యేక అధికారి నీ సంప్రదించాలని అన్నారు 939251 0825

# బండికి ఘనస్వాగతం పలికిన బిజెపీ శ్రేణులు



కోహెడ మేజర్ న్యూస్ :కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా మండలంలోని శనిగరం ఎక్స్‌రోడ్ మీదుగా కరీంనగర్‌కు వెళ్తున్నందున బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్‌కి పార్టీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. అలాగే గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కి?ష్ణారెడ్డి, పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు చంద్రయ్య, మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, ద్యాగటి సురేందర్, తూటి బాపురెడ్డి, పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల సురేందర్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, చేను తిరుపతి, బండ జగన్, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, దావా శేఖర్, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, రామంచ రామచంద్రరెడ్డి, ఖమ్మం సతీష్, దాసరి వెంకటేష్, ఎర్రవెల్లి హరిదాస్, చేపూరి తిరుపతి, కనుగారి రాజేందర్ రెడ్డి, అన్నాడి లక్ష్మారెడ్డి, బినావేని లక్ష్మణ్ యాదవ్, కొండబత్తిని సతీష్,మామిడి కరుణాకర్, వంగర ముకుందరెడ్డి, దానబోయిన రమేష్, బండ సుమన్, ఖమ్మం రమేష్, వాసాల సురేష్, పిడిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని నాయకులు కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి సంబరాన్ని జరుపుకున్నారు అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ దేశానికి భవిష్యత్తు రాహుల్ గాంధీ అని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న శంకర్ మహేశ్వర సెట్ సాబేర్ హన్మాండ్లు పెంటయ్య గౌతమ్ జైరాజ్ మంగలి రవి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్‌గాంధీ జన్మదిన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎన్‌టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్‌లు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో అవకతవకలకు బిజెపినే భాధ్యత వహించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ యువజన మరియు విద్యార్థి సంఘాలు జాతీయ కమిటీ పిలువు మేరకు బుధ వారం లిబర్టి సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దేశవ్యాప్తంగా సంచలనం సృాఎష్టించిన నీట్ ఎగ్జామ్ పేపర్ లిక్ స్కాంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఏ వై డబ్ల్యూ, సి వై ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏవైడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లంగి విజయ్, మాలోతు సురేష్ బాబు లు మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా వెలువడిన వెలువడిన నీట్ ఎగ్జాం ఫలితాలలో ఏ ఒక్కసారి కూడా ముగ్గురికి మించి మొదటి ర్యాంకు రాలేదు అలాంటిది ఈసారి ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకు రావడం అనేక అనుమానానికి తావు ఇచ్చింది అని అన్నారు. సుమారు 23 లక్షల మంది యువత భవిష్యత్తును నిర్ణయించే ఈ నీట్ ఎగ్జామ్ లో ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు జరగడం బిజెపి ప్రభుత్వ వైఫల్యం అని వారు పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పరీక్ష పేపర్ లీక్ మాత్రమే కాదు మన దేశ ఆరోగ్య రంగాన్ని అతలాకుతలం చేసే ఒక పెద్ద కుంభకోణం అని అన్నారు. కేంద్ర కేబినెట్లోని కొంతమంది పెద్దలు ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ. 30 లక్షలు వసూలు చేసి పేపర్లని అమ్ముకున్నారని అన్నారు.దీనిపై ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ తక్షణ తక్షణమే స్పందించి నీట్ పరీక్షను రద్దుచేసి దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి లు నీట్ పేపర్ లీకేజీ మీద మీ గొంతు మూగ పోయిందా ..? అని ప్రశ్నించారు. నీట్ పరీక్షలను తిరిగి నిర్వహించాలి అని అలాగే దీనికి బాధ్యులైన వారందరిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి వెంటనే శిక్షించాలి అని, ఎన్ టి ఏ ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఇచ్చి నీట్ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.దర్శనం రమేశ్, కొడంగల్ శ్రీనివాస్, విశాల్, మౌనిక, కంచర్ల అక్షయ్, మహమ్మద్ సోహేల్, అహసాన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్‌లోఎఫ్ పిజిఏలు వాటి సామర్థ్యాలపై కార్యశాల




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈఈసీఈ విభాగం ఈనెల 27–28 తేదీలలో 'ఎఫ్ పిజిఏలు వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం' అనే అంశంపై రెండు రోజుల ప్రయోగాత్మక కార్యశాలను నిర్వహించనుంది. ఫీల్డ్–ప్రోగ్రామబుల్ గేట్ ఆరేస్(ఎఫ్ పిజిఏ)పై అధ్యాపకులు,పరిశోధకు లకు సమగ్ర అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వర్క్ షాప్ నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో ఎఫ్ ఐపిజిఏ ఆర్కిటెక్చర్, డిజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నిక్‌పై దృాఎష్టి సారించే సిద్ధాంతిక సెషన్ తో పాటు ప్రాక్టికల్ ల్యాబ్ లు ఉంటాయన్నారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, కృత్రిమ మేథతో సహా వివిధ రంగాలలో ఎఫ్పీజీఏల బహుముఖః అనువర్తనా లను అన్వేషించే అవకాశం ఇందులో పాల్గొనే వారికి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్టఎల్ టెక్నాలజీస్ నిపుణులు మార్గనిర్దేశనం చేస్తారని, సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఫ్ పిజిఏల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారని. పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ అధ్యాపకులు, పరిశోధక– పీజీ విద్యార్థులు పాల్గొనవచ్చని, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక వారందరికీ ప్రశంసా పత్రాలను బహూకరిస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు. ఈనెల 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, సీట్లు పరిమితంగా ఉన్నందున ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేలను pmudimel@gitam.edu . ఈ–మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

# కూకట్‌పల్లి సర్కిల్‌లో వాడవాడలా ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వాడ వాడలా కేక్ కటింగ్ ప్రోగ్రామ్తో పాటు పలు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఇందులో భాగంగా కెపిహెచ్బి గవర్నమెంట్ పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసి, అనంతరం రమ్య గ్రౌండ్ లో భారీ కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో యాత్ర చేసి దేశంలో బిజెపిని తలదన్నే పార్టీగా ఇండియా కూటమి బలం చేకూర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చు రాజు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, ఫణి కుమార్, బాబ్జి కుమార్, నల్లికాంత్ చౌదరి, శివ చౌదరి, నాగమల్లేశ్వరరావు, రాజు ముదిరాజ్, నితీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, సోను, మహిళా నాయకురాలు బండి సుధా, సంధ్యారాణి, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ డెలివరీలను విజయవంతంగా ప్రారంభించిన బ్లూ డార్ట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బ్లూ డార్ట్, దక్షిణాసియాలోని ప్రముఖ కొరియర్, ఇంటిగ్రేటెడ్ ఎక్స్ప్రెస్ ప్యాకేజీ పంపిణీ సంస్థ, డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామి అయిన స్కై ఎయిర్ సహకారంతో డ్రోన్ డెలివరీలను విజయవంతంగా ప్రారంభి ంచింది. ఈ చర్య క్లీనర్, మరింత సమర్థవంతమైన డెలివరీ సొల్యూషన్ల వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సెప్టెంబర్ 2021లో హైదరాబాద్లోని వికారాబాద్లో వారి మార్గదర్శక వీఎల్ ఓఎస్ ట్రయల్స్ , తెలంగాణ ప్రభుత్వం యొక్క 'మెడిసిన్ ఫ్రమ్ ది స్కై' చొరవ క్రింద బివిఎల్ ఓఎస్ ట్రయల్స్ ఆధారంగా, బ్లూ డార్ట్ లాజిస్టిక్స్ కోసం డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించడంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ప్రారంభంలో పెరుగుతున్న ఇ–కామర్స్ రంగంపై దృాఎష్టి సారిస్తూ, ఈ వినూత్న విధానం షిప్మెంట్ల కోసం ఒకే రోజు డెలివరీని అందించడం ద్వారా చివరి–మైల్ డెలివరీని విప్లవాత్మకంగా మార్చడానికి సెట్ చేయబడింది, డెలివరీ సమయం, పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ మైలురాయి సాధన ముఖ్యంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సమానంగా ఉంది, స్థిరమైన లాజిస్టిక్స్ పద్ధతులకు బ్లూ డార్ట్ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పింది. ఈ చొరవపై, బ్లూ డార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ బాల్ఫోర్ మాన్యుయెల్ మాట్లాడుతూ, భారతదేశంలో లాజిస్టిక్స్ రంగం సంతోషకరమైన దశను ఎదుర్కొంటోంది. దేశం యొక్క బలమైన ఆర్థిక వృాఎద్ధి, దాని వినియోగదారుల ఆకాంక్షలు, టైర్ 2 టైర్ 3 నగరాల్లో వృాఎద్ధి, కొనుగోలు శక్తిని గణనీయంగా పెంచింది. ఈ డిమాండ్ పెరుగుదల సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ వృాఎద్ధిని నడిపించే వినూత్న పరిష్కారాల అవసరాన్ని నొక్కి చెబుతుంది. మేము డ్రోన్ సాంకేతికత యొక్క అద్భుతాన్ని చూస్తున్నప్పుడు, మా భాగస్వాములతో తదుపరి దశలలో అదనపు పిన్ కోడ్లను కవర్ చేయడానికి ప్రణాళికలతో ఈ సేవను మరింత విస్తరించాలని మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము. నాలుగు దశాబ్దాలుగా విస్తరించి ఉన్న గొప్ప వారసత్వంతో, బ్లూ డార్ట్ ఎక్స్ప్రెస్ లాజిస్టిక్స్ పరిశ్రమలో విశ్వసనీయత, స్థితిస్థాపకత, ప్రతిస్పందన కోసం ప్రమాణాన్ని సెట్ చేసింది. డ్రోన్ డెలివరీ కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించడం వలన పరిశ్రమలో అగ్రగామిగా బ్లూ డార్ట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని అన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం రీలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ మార్కండేయ నగర్ కు చెందిన ఆకోజు శోభారాణి కిడ్నీ సంబంధిత వ్యాధితో భాధపడుతుండడంతో, ఆమె కుమారుడు ఆకోజు వెంకటేష్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృాఎష్టికి తీసుకురాగా ఆయన సత్వరమే స్పందించి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000ల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరి చేయించారు. ఈ మంజూరి పత్రాలను మంగళవారం ఆకోజు శోభారాణి కుటుంబ సభ్యులకు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్లో కూడా నియోజకవర్గంలోని ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న నిరుపేదలకు అండగా ఉంటానన్నారు.

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా వారాసిగూడా శివాజీ చౌరస్తాలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, తదితర హిందూ సంఘాలు, బీజేపీ నాయకులు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



షేక్పేట డివిజన్లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో షేక్పేట డివిజన్ అధ్యక్షులు డి సత్యనారాయణ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సోనీ, సిహెచ్ రమేష్, స్వరూప, గీతమ్మ, తదితరులు అనురాధ తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

# అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో మొదటి ఔట్ పేషెంట్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సర్వీస్ ఆవిష్కరణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మొదటి ఔట్ పేషెంట్ బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ సర్వీస్ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో అపోలో హాస్పిటల్ సీఈఓ తేజస్వీ రావు, ప్రెసిడెంట్ గ్రూప్ ఆంకాలజీ ఇంటర్నేషనల్, అపోలో హాస్పిటల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ దినేష్ మాధవన్, క్యాన్సర్ విజేత నేహా కుమారి నాగ్, డాక్టర్ పద్మజ లోకిరెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, హెమటో ఆంకాలజీ, అపోలో క్యాన్సర్ సెంటర్స్, డాక్టర్ సునీత నర్రెడ్డి, ఇన్ఫెక్షియస్ డిసీజెస్ స్పెషలిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్; డాక్టర్ రవీందర్ బాబు, డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్, అపోలో హాస్పిటల్స్ తదితరులు పాల్గొన్నారు.

# టేస్ట్ బడ్డర్స్ ఆధ్వర్యంలో సరికొత్త 'పీనట్స్ బార్' ప్రారంభం

## - ఐటీ రంగంలో నగరం శరవేగంగా అభివృద్ధి - ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్








హైదరాబాద్, మేజర్ న్యూస్ :టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ ఆధ్వర్యంలో హైటెక్ సిటీ ఐకియా ఎదురుగా ఆర్ఎంజెడ్ స్కైవ్యూ 10 దగ్గర సరికొత్త 'పీనట్స్ బార్' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ%డ%సీ, ఐటీ, ఈ%డ%సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఐటీ రంగంలో హైదరాబాద్ శర వేగంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. అనేక ఐటీ కంపెనీలు తమ ప్రధాన కార్యాలయాలు, అభివృద్ధి కేంద్రాలను ఇక్కడ స్థాపిస్తున్నాయని చెప్పారు. దీంతో దేశ, విదేశాలకు చెందిన నగరంలో స్థిరపడుతున్నారని తెలిపారు. విధుల అనంతరం వినోదం, విశ్రాంతి అవసరమన్నారు. మౌలిక సదుపాయాలు కలిగి ఉండటం వల్ల నగరం మరింత ఉత్సాహవంతంగా ఉంటుందన్నారు. పీనట్స్ బార్ తెరవడం అనేది ఈ డైనమిక్ వాతావరణానికి దోహదపడే స్వాగతించే పరిణామం అన్నారు. పీనట్స్ బార్‌లోని కేతన్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం హాస్పిటాలిటీ, రెస్టారెంట్ వ్యాపారంలో అనుభవం కలిగిన బృందం అన్నారు.

ఈ సందర్భంగా పీనట్స్ బార్ సహ-వ్యవస్థాపకుడు సమీర్ కుమార్ ఓరుగంటి మాట్లాడుతూ ఇది మా తాజా అవుట్‌లెట్ అన్నారు. సాఫ్ట్‌వేర్ ప్రేక్షకులు విశ్రాంతి తీసుకోవడానికి సరైన ప్రదేశమన్నారు. మాది ఏడేళ్ల నాటి బ్రాండ్ అని, రూ. 50 కోట్ల టర్నోవర్‌ను సాధిస్తుందని తెలిపారు. విస్తరణతో రెండేళ్లలో వంద కోట్లకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పీనట్స్ బార్ సహా వ్యవస్థాపకుడు కేతన్ అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాదులో టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ 2016లో ప్రారంభమైందన్నారు. ఆహార, పానీయాల విభాగంలో ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. హైదరాబాద్, పూణె రెండు చోట్లా కలదన్నారు. జనాదరణ పొందిన ఫ్యాట్ పిజియన్ బార్ హాప్ వంటి ప్రియమైన బ్రాండ్లు ఉన్నాయన్నారు. పీనట్స్ బార్ ముంబయి వీధుల పాత కాలం నాటి మనోజ్ఞత, 80, 90 నాటి పార్సీ కేఫ్‌ల కలయిక అన్నారు. ఇంటీరియర్ ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. పీనట్స్ బార్ ముంబయి ఐకానిక్ స్ట్రీట్ కల్చర్, పార్సీ కేఫ్ సంప్రదాయాలను కళ్లకు కడుతుందన్నారు. క్లాసిక్ లైటింగ్ ఫిక్చర్‌లు అతిథులను పాత కాలానికి తీసుకువెళ్లనుందని తెలిపారు. పాత కాలపు పోస్టర్లతో గోడలను అలంకరించామన్నారు. రెట్రో సంగీతం మనస్సుకు హాయిని ఇస్తుందన్నారు. ఈ బార్లలో ప్రతి మూల ముంబయి పాత కాలం నాటి కేఫ్‌ల వెచ్చదనం, మనోజ్ఞతను రేకెత్తించేలా రూపొంచబడిందని తెలిపారు. విశాలమైన ప్రాంతంలో విస్తరించి ఉన్న ఈ పీనట్స్ బార్లో ఇండోర్, అవుట్‌డోర్, ప్రైవేట్ డైనింగ్ విభాగాలతో రెండు వందల సీటింగ్ కలదన్నారు.



వైబ్రెంట్ ఓపెన్ బార్ ప్రత్యేక కాక్‌టెయిల్‌ల అందిస్తుందన్నారు. స్ట్రీట్ ఫుడ్ డిలైట్స్ నుంచి హార్టీ హోమ్-స్టైల్ డిష్‌లు కలవన్నారు. ప్రతి ఒక్కరిని ఆహ్లాదపరిచేలా ఏదో ఒకటి ఉంటుందన్నారు. రిచ్, ఫ్లేవర్‌ఫుల్ ఎపిటైజర్‌లు, కబాబ్, బనానా స్విట్స్, బేబీ క్రోసెంట్స్, సిట్రస్ పుడ్డింగ్ వంటి టైమ్‌లెస్ డెజర్ట్‌లను ఆస్వాదించవచ్చని చెప్పారు. ప్రతి వంటకం రుచికరంగా ఉంటుందన్నారు. సంప్రదాయ కాక్‌టెయిల్‌లు, టాఫీ బెకాన్, మ్యాంగో టోఫీ, టిప్సీ కాలా ఖట్టా వంటి పానీయాలు కలవన్నారు. ధర ప్రతి ఒక్కరూ ఆనందించేలా ఉంటుందని తెలిపారు. వింటేజ్ డెకర్, హాయిగా ఉండే సెట్టింగ్ అతిథులను అలరించనుందని తెలిపారు. ప్రస్తుత బ్రాండ్‌ల విజయాన్ని ఆధారం చేసుకొని.. టేస్ట్ బడర్స్ హాస్పిటాలిటీ భారతదేశం అంతటా విస్తరించాలని చూస్తుందన్నారు. విశిష్టమైన డైనింగ్, నైట్ లైఫ్ అనుభవాలను విస్తృత ప్రేక్షకులకు అందించాలనే లక్ష్యంతో రాబోయే రెండేళ్లలో పూణే, బెంగళూరు, ముంబయి, ఢిల్లీ, టైర్-2 నగరాలతో సహా ప్రధాన నగరాల్లో అడుగు పెట్టడానికి ప్రణాళికలు ఉన్నాయన్నారు. విస్తరణ ఫ్రాంచైజీ, యాజమాన్యం ఈ రెండు మోడల్‌లలో ఉంటుందన్నారు. పీనట్స్ బార్ ఎఫ్ఓసీఓ (ఫ్రాంచైజ్ ఓన్డ్ కంపెనీ ఆపరేటెడ్) మోడల్ వైపు మొగ్గు చూపుతుందని తెలిపారు.





టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ గురించి

టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ అసాధారణమైన పాక అను భవాలు, ఉత్సాహభరితమైన వాతావరణాలు, అత్యుత్తమ కస్టమర్ సేవలకు ప్రసిద్ధి చెందినది. ప్రముఖ డైనింగ్ సంస్థలు, పబ్‌లతో హాస్పిటాలిటీ పరిశ్రమలో ఉంది. ఇది హైదరాబాద్, పూణే రెండు చోట్లా డైనమిక్ చబ్బీ చో ఫన్ ఏషియన్ టేబుల్‌తో పాటు ఎప్పటికీ జనాదరణ పొందిన ఫ్యాట్ పిజియన్ బార్ హాప్ ఉన్నాయి. ఫ్యాట్ పిజియన్ బార్ అప్ హైదరాబాద్, పూణేలో కలదు. వినూత్న కాక్‌టెయిల్‌లకు ప్రసిద్ధి చెందింది. చబ్బీ చో ఫన్ ఏషియన్ టేబుల్ పరిశీలనాత్మక మెనుకు ప్రత్యేకం.

టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ గ్రూప్ విభిన్న నేపథ్యాల నుంచి నలుగురు డైనమిక్ ప్రొఫెషనల్స్ చేత స్థాపించబడింది. కేతన్ అగర్వాల్ ఒక మార్కెటింగ్, బ్రాండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్. సమీర్ కుమార్ ఓరుగంటి, డైరెక్టర్ పదవులతో సహా టాప్ కార్పొరేట్లలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. రామచంద్ర వర్మ రుద్రరాజు, పంచవటి ఫుడ్స్ అండ్ బెవరేజెస్‌లో మేనేజింగ్ పార్టనర్, ఐటీ, మేనేజ్‌మెంట్ నేపథ్యం కలిగి ఉన్నారు. శ్వేతన్ కుమార్ బ్యాంకింగ్ పరిశ్రమలో విస్తృతమైన అనుభవం ఉంది. పంచవటి ఫుడ్స్ అండ్ బెవరేజెస్‌లో మేనేజింగ్ భాగస్వామి కూడా.

# దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలి

## - ఏఎంఎఫ్ ట్రస్టీ, బాహుబలి నిర్మాత శోబు యార్లగడ్డ
## - ముగిసిన ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలని ఏఎంఎఫ్ ట్రస్టీ, బాహుబలి నిర్మాత, ఆర్కా మీడియా సీఈవో శోబు యార్లగడ్డ తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్), జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జేఎన్వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారాస్పోర్ట్స్ ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. ఈ శిబిరం ఈనెల 13న ప్రారంభమైన విషయం విదితమే. ఇది 8వ జాతీయ పారాస్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ హంట్, ట్రైనింగ్ క్యాంప్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్, సిబ్బంది, డిప్యూటీ కమిషనర్‌లు తమ పిల్లల అవసరాలు తీర్చేందుకు చేస్తున్న కృషి అద్భుతమన్నారు. ఈ పిల్లల పట్ల భక్తిని మెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాల కృష్ణ మాట్లాడుతూ ఒక కల నిజమైందన్నారు. గత రెండున్నరేళ్లలో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో మా అనుబంధం ఒక నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను 185 మందిని ఇక్కడకు తీసుకు వచ్చి ఎనిమిది రోజుల పాటు ఆతిథ్యం ఇవ్వగలిగామని చెప్పారు. పారా స్పోర్ట్స్‌లో ప్రతిభను గుర్తించి, మరింతగా సానా పెట్టి శిక్షణ ఇవ్వాలనేది మా గౌరవ కమిషనర్ కల అన్నారు. సమ్మిళిత విద్య ఎప్పటి నుంచో పాఠ్యాంశాల్లో అంతర్భాగంగా ఉందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిజమైన మద్దతు నవోదయ విద్యాలయ సమితి వార్షికోత్సవంలో ఒక రూపాన్ని సంతరించుకుందన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ నుంచి లభించిన మద్దతు, మార్గదర్శకత్వం అమూల్యమైనదని చెప్పారు. నైపుణ్యం, నిబద్ధత, అంకితభావంతోనే ఒక ఆకృతిని ఇవ్వగలిగామన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత పరివర్తనలో మార్పు వచ్చిందన్నారు. ఇది రెండేళ్లుగా గమనిస్తూనే ఉన్నామన్నారు. అంతర్జాతీయ వేదికలపై దేశానికి ప్రాతినిధ్యం వహించిన పిల్లలు ఈ పిల్లలకు సరైన మద్దతు, మార్గదర్శకత్వం అందించాలన్నారు.





ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఈ శిబిరం దివ్యాంగ పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు సహాయపడిందని తెలిపారు. 28 పారా స్పోర్ట్స్‌లో పిల్లలను పరీక్షించామన్నారు. ఈ శిబిరం నుంచి 181 మంది పిల్లలను ఎంపిక చేశామన్నారు. వీరికి వివిధ పారాస్పోర్ట్స్ విభాగాలలో సమగ్ర కౌన్సెలింగ్, హ్యాండ్ ఆన్ అనుభవాన్ని అందించనున్నామని చెప్పారు. ఈ పిల్లలు యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028లో భారతదేశానికి 100కి పైగా పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ వికలాంగులకు జీవనోపాధిని అందిస్తూ.. క్రీడలను కొనసాగించేందుకు సహాయం చేసే లాభాపేక్షలేని సంస్థ అన్నారు. ఎన్ఎండీసీ నిర్మాణ్, జీఎంఎంకో, యూఎస్‌టీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, ఆల్కాన్ సహా అనేక మంది స్పాన్సర్‌లు, భాగస్వాములు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఈ శిబిరం ఆరు రోజులు జరిగిందన్నారు. షిల్లాంగ్, హైదరాబాద్, భోపాల్, పాట్నా, పూణే, చండీగఢ్, లక్నో, జైపూర్ తదితర ఎనిమిది ప్రాంతాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల పిల్లలు హాజరయ్యారని చెప్పారు. ఈ పిల్లలు మొదటి రౌండ్‌లో 800 మందికి పైగా వైద్య పరీక్షలు చేసిన తర్వాత షార్ట్‌లిస్ట్ చేసిన వారన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒక పైకప్పు కింద ఈ చిన్న పిల్లలను పారాస్పోర్ట్స్ ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.పారా సైక్లిస్టులకు సత్కారం కజకిస్తాన్‌లో ఇటీవల జరిగిన ఆసియా పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024లో పతకాలు సాధించిన పారా-సైక్లిస్టులను శోబు యార్లగడ్డ సత్కరించారు. హ్యాండ్ సైక్లిస్ట్ యోగేష్ అహిరే (కాంస్య పతకం), ప్రపంచ నెంబర్ 5 అర్షద్ షేక్ (రజత పతకం), ప్రపంచ నెంబర్ 2 జ్యోతి గదేరియా (బంగారు పతకం)లను ఘనంగా సత్కరించారు. అర్షద్, జ్యోతి పారాలింపిక్స్‌కు అర్హత సాధించారు. పారాలింపిక్స్‌కు పారాసైక్లింగ్‌లో భారతదేశం తరుపున మొట్టమొదటి అర్హతగా గుర్తింపు పొందారు. సీనియర్స్ మిక్స్‌డ్ విభాగంలో పోటీపడి పారా షూటింగ్ ప్రపంచకప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న జేఎన్వీకి చెందిన 15 ఏళ్ల పావని బానోత్‌ను కూడా సత్కరించారు.

# 24 నుండి 29 వరకు గ్రూప్ 2 పరీక్షలు

- పరీక్షల నిర్వహణకు పూర్తయిన ఏర్పాటు.
- అభ్యర్థుల సమయపాలన పాటించాలి.
- పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి గంట ముందు రావాలి.
- మొదటి పరీక్ష ఉదయం 10 :00 గం ' లనుండి 12:30 వరకు
- రెండవ పరీక్ష మధ్యాహ్నం 2:30 ని' లనుండి 5 :00 ల వరకు



## క్రాంతి వల్లూరు జిల్లా కలెక్టర్


సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో గ్రేడ్ 2 సంక్షేమ అధికారులు పోస్టుల కోసం గ్రూప్ 2 పరీక్షలు, ఈనెల 24 తేదీ నుండి 29వ తేదీ వరకు పరీక్షల నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరీక్షల కోసం టీఎస్పీఎస్సీ గ్రూప్ 2 లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు పరీక్షా సమయానికి ఒక గంట ముందు హాజరుకావాలని సూచించారు 24వ తేదీ నుండి ఉదయం 10 గంటలకు మొదటి సెషన్ పరీక్ష , మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి 5 గంటల వరకు రెండవ సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందు అభ్యర్థులను లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం తర్వాత అభ్యర్థులు లోపటికి అనుమతించబడరని తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 8:30 నుండి 9:30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడతారని, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు, మధ్యాహ్నం ఒంటిగంటకు , లోపలికి అనుమతించబడతారన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోనికి అభ్యర్థులు అనుమతించబడరన్నారు. నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయునన్నట్లు తెలిపారు. పరీక్ష హాల్ లోపల చెక్-ఇన్ విధానంలో బయోమెట్రిక్ సమాచారం, అతని/ఆమె ఫోటో మరియు అభ్యర్థుల ఎడమ చేతి బొటన వేలి ముద్ర ఉంటాయి, అ భ్యర్థులు తమ చేతులు/కాళ్లపై మెహందీ, ఇంక్, టాటూలు మొదలైన ఎలాంటి బాహ్య మెటీరియల్‌ను అప్లై చేయవద్దని సూచించారు.పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడం నిషేధమని అభ్యర్థులు వారి వ్యక్తిగత వస్తువులను ఉంచటానికి ఎలాంటి లాకర్ సదుపాయం ఏర్పాట్లు చేయలేదన్నారు. బయోమెట్రిక్‌లను ఇన్విజిలేటర్ క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళటానికి వీలులేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు వచ్చే ముందు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న మోక్ టెస్ట్ లింక్ https://www.digialm.com:443//OnlineAssessment/index.html?1222@@M2 ఉపయోగించి మాక్ టెస్ట్‌ను క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయాలని సూచించబడిందని తెలిపారు . హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలు కూడా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో వున్నాయి ,అభ్యర్థులు సిబిఆర్టి మోడ్ పరీక్షకు హాజరవుతున్నప్పుడు సూచనలను జాగ్రత్తగా పరిశీలించి, వాటిని అనుసరించాలని సూచించారు.అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ నుండి పరీక్షకు 3 రోజుల ముందు నుండి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు పరీక్షా కేంద్రంలోకి అనుమతించని వస్తువులను అభ్యర్థులు తీసుకురావద్దని సూచించారు. అభ్యర్థి పరీక్షకు కనీసం ఒకరోజు ముందు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రం మార్పు ఎట్టి పరిస్థితుల్లోనూ స్క్రైబ్ / పరిహార సమయాన్ని క్లెయిమ్ చేసే వికలాంగు అభ్యర్థులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ అపెండెక్స్ -త్రీ, ని పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని, పరీక్ష రోజున పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కు సమర్పించాలని సూచించారు . అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే ముందు వారి స్వంత ఆసక్తితో సూచనలు అర్థం చేసుకోవాలని అభ్యర్థులు తమ అభ్యర్థిత్వం తిరస్కర్ అన్నకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 2 పరీక్షలు జరిగేలా అభ్యర్థులు పరీక్షల నిర్వహణ సిబ్బందికి సహకరించాలన్నారు. పరీక్షల నిర్వహణకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయాలలో అభ్యర్థులకు అనుకూలంగా ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

## మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:అఖిలభారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి ,మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పటాన్చెరువులో నిర్వహించిన జన్మదిన వేడుకలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవధాయాశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ , నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ , మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ని కాంగ్రెస్ నాయకులతో కలిసి కౌన్సిలర్ చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి , ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చంద్రయ్య , మండల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , నాయకులు , శ్రీధర్ రెడ్డి , మహేంధర్ రెడ్డి , రాజగోపాల్ , చక్రపాణి , వెంకటయ్య , నరసింహరాజు , దీనానాథ్ , భాస్కర్ , శంకర్ , బషీర్ , శ్రీను , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగో తరగతి అడ్మిషన్స్ కొరకు బాల బాలికలకు సెలక్షన్ నిర్వాహన

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికారక సంస్థ హైదరాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకింపేట్ / ఆర్ యస్ యస్, కరీమ్ నగర్ / ఆర్ యస్ యస్, ఆదిలాబాద్ లో నాలుగో తరగతి అడ్మిషన్స్ కొరకు బాల బాలికలకు సెలక్షన్స్ నిర్వహించబడును. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డి నందు జిల్లా స్థాయిలో సెలక్షన్స్ తేదీ 27 జూన్ 2024న ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ హాజరు కాగలరు. ఈ యొక్క నాలుగో తరగతి అడ్మిషన్స్ కొరకు వయసు 01-09-2015 నుండి 31-08-2016 మధ్య పుట్టి ఉండవలెను జిల్లాస్థాయిలో ఎంపికైన 20 మంది బాలురు 20 మంది బాలికలకు హకీం పేట్ లోని కీడా పాఠశాలలో రాష్ట్రస్థాయి ఎంపికలు జరుగుతాయి జూలై 10 వ,11 వ తేదిలలో హకీంపేట్ లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు ఉంటాయి.పుట్టిన మరియు చదువుతున్న ధృవపత్రం చదువుతున్న పాఠశాల నుండి తీసుక రావాలి, పుట్టిన ధ్రువ పత్రం యం.ఆర్.వో./ పంచాయతీ - మున్సిపల్ నుండి తీసుకొని రావలెను, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో 5, ప్రోగ్రెస్ రిపోర్ట్ 3 వ క్లాస్ తీసుక రావలెను,కమ్యునిటి సర్టిఫికెట్స్ వైద్య పరీక్షలలో నెగ్గిన విద్యార్థులకు 9 శారీరక సమర్థ అంశాలలో ఎంపిక పోటీలు నిర్వహిస్తారు ఎత్తు,బరువు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,800 మీ, పరుగు, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సీ బిలిటి టెస్ట్,6ఖ10 మీ,ల షటిల్ రన్, బాల బాలికలకు వేరువేరుగా ఎంపిక పోటీలు నిర్వహిస్తారు పాయింట్స్ కూడా వేరువేరుగా ఉంటాయి ఒక్కో పరీక్షకు అత్యధికంగా 3 పాయింట్స్ ఇలా ఎక్కువ పాయింట్స్ సాధించిన విద్యార్థులు ఆయా క్రీడ పాఠశాలలో సీట్లను కేటాయిస్తారు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలో మెరిట్ పాయింట్స్ సాధించిన 20 మంది బాలురు 20 మంది బాలికలను ఒక క్రీడా పాఠశాలకు ఎంపిక చేస్తారు వివరాల కోసం జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం సంగారెడ్డి ఫోన్ నెంబర్ 08455-274344,9000491112 ను సంప్రదించగలరు.

# భూ అక్రమణ పై ఆర్డీవో విచారణ

## ఆజాద్ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని సర్వేనెంబర్ 55 టిఎస్ఐఐసికి చెందిన ప్రభుత్వ భూముల్లోని ఆజాద్ పరిశ్రమ యాజమాన్యం గ్రామంలోని డంపు యార్డు పల్లె ప్రకృతి వనంతో పాటు మంగంపేట నుంచి ఊట్ల వరకు ఆక్రమణ జరుగుతోందని గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బుధవారం ఆర్డిఓ వసంతకుమారి గ్రామంలో పర్యటించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంతకుమారి ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు.పరిశ్రమ యాజమాన్యం తీరుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేస్తామని ఆర్డిఓ స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు నరేందర్, నాగరాజు, రవి, లక్ష్మణ్, మల్లేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ కేక్ కట్ చేసి ఒకరిని ఒకరికి తినిపించుకున్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లెల రవీందర్ గుప్తా, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, రాజు, కాంగ్రెస్ సీనియర్ నేత నేత మహేందర్ రెడ్డి, నాయకులు కుమ్మరి రఘుపతి, ఉమర్, అనిల్ కుమార్, జింక మల్లేష్, మాణిక్ రావు, నాగరాజు గౌడ్, సత్యనారాయణ, గొల్ల శ్రీనివాస్, గొల్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

